పక్కకు తగ్గేదెవరు... పోరులో నిలిచేదెవరు..

- ముగిసిన నామినేషన్ ఘట్టం
- స్వతంత్రుల ఎంట్రీతో మారుతున్న గ్రామాల రాజకీయ లెక్కలు..
- నాయకులలో మొదలైన గుబులు!



జీలుగుమిల్లి, నవంబర్ 17 (తెలుగుప్రభ): జీలుగుమిల్లి మండలంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. అయితే ఎన్నికల సమరం కంటే ముందే రాజకీయ రణరంగం వేడెక్కింది. ముఖ్యంగా కూటమి పార్టీల్లో రెబల్ అభ్యర్థుల నామినేషన్ల రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అధికారిక అభ్యర్థులకు పోటీగా అదే పార్టీలకు చెందిన నాయకులు స్వతంత్రులుగా బరిలోకి దిగడంతో గ్రామాల్లో అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. టికెట్ దక్కని అసంతృప్తి ఒకవైపు.. స్థానికంగా తమకున్న బలాన్ని నిరూపించుకోవాలన్న పట్టుదల మరోవైపు.. వెరసి కూటమి శిబిరాల్లో అసమ్మతి సెగ మొదలైంది. అన్ని పంచాయతీల్లోనూ ఎవరి లెక్కలు వారివిగా మారడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. నామినేషన్ల ఘట్టం ముగియడంతో ఇప్పుడు అందరి చూపు ఉపసంహరణ గడువుపైనే పడింది. బుజ్జగింపులకు తలొగ్గి పక్కకు తప్పుకునేదెవరు.. పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి చివరి వరకు పోరులో నిలిచేదెవరు. అన్నది మండల రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రెబల్ అభ్యర్థులను బరిలో నుంచి తప్పించేందుకు నాయకులు ఎలాంటి వ్యూహాలు రచిస్తారు? స్వతంత్ర అభ్యర్థులుగా కొనసాగితే అధికారిక అభ్యర్థుల గెలుపు లెక్కలు ఎంతవరకు మారతాయి? అన్న ఉత్కంఠ నెలకొంది.

సొంత పార్టీ నుంచే పోటీ ఎదురవుతుండటంతో కొందరు అభ్యర్థుల విజయావకాశాలపై కొత్త రాజకీయ సమీకరణాలు మొదలయ్యాయి. నిన్నటి వరకు పార్టీ జెండా పట్టిన వారే నేడు ప్రత్యర్థులుగా మారడం గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇక గత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టిన మండల ప్రజలు ఈసారి పంచాయతీ ఎన్నికల్లో ఎవరికి మద్దతి స్తారన్నది ఆసక్తికరంగా మారింది. గత ఎన్నికల ఫలితాలే మళ్లీ పునరావృతమవుతాయా? లేక స్థానిక అభ్యర్థుల వ్యక్తిగత బలం, కూటమి రాజకీయ ప్రభావం కొత్త ఫలితాలకు దారితీస్తాయా? అన్నది వేచి చూడాలి. ఒకవైపు పార్టీల మధ్య పోటీ.. మరోవైపు పార్టీల్లోనే తిరుగుబాటు.. ఇంకోవైపు స్వతంత్రుల సవాల్‌తో జీలుగుమిల్లి మండలంలో ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. పార్టీ బలానికి రెబల్ సెగ తగులుతుందా? స్వతంత్రుల దూకుడుకు ఓటర్లు జై కొడతారా.. చివరకు గ్రామ పీఠాలను కైవసం చేసుకునేదెవరు? అన్నది ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.



బెడిసి కొట్టిన దుర్గాడ పంచాయతీ ఏకగ్రీవం

సర్పంచ్ పదవి పై ఆశావహుల కన్ను ఎన్నికలకు వెళ్లేందుకు నిర్ణయం నేడు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



గొల్లప్రోలు, నవంబర్ 17 (తెలుగు ప్రభ): మండలంలోని దుర్గాడ గ్రామ సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసేందుకు స్థానిక నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి గ్రామంలో ఏకాభిప్రాయం కుదరక పోవడంతో పంచాయతీ ఎన్నికల పోరు మరింత రసవత్తరంగా మారింది దుర్గాడ సర్పంచి పదవి జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో ఈ పదవి ఏకగ్రీవంగా దక్కించుకునేందుకు ప్రయత్నాలు సాగించారు స్థానిక శివాలయం అభివృద్ధికి కోటి 20 లక్షలు విరాళంగా ఇచ్చేందుకు గ్రామంలోని అభ్యర్థి ముందుకు రాగా స్థానిక పెద్దలు అంగీకరించి పదవిని అతనికి ఏకగ్రం చేసేందుకు సిద్ధపడ్డారు అయితే ఈ నిర్ణయాన్ని ఎవరికి తెలియకుండా చేశారంటూ జనసేన మండల అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ తీవ్రంగా వ్యతిరేకించారు సర్పంచ్ పదవికి తన భార్యను పోటీల్లో నిలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు తాను కూడా స్థానిక శివాలయానికి కోటి 20 లక్షలు విరాళంగా ఇస్తానంటూ వెల్లడించారు అయితే ఎన్నికలకు వెళ్లి గెలుపోటములు చూద్దామని ఎవరు గెలిచినా దేవస్థానానికి ఇచ్చిన సొమ్మును వెనక్కి తీసుకోకూడదని షరతు విధించారు దీంతో దుర్గాడ లో రాజకీయ వేడి రాజుకుంది ఏకగ్రీవానికి అడ్డంకులు మూతపడ్డాయి ప్రజలు ఎన్నికలకే సై అనడం పై ఎన్నికల సందడి మొదలైంది నేడు నామినేషన్ల ప్రక్రియ మొదలుకాండడంతో ముందు ముందు దుర్గాడ పంచాయితీ ఎన్నికలు ఏం మలుపు తిరుగుతాయో వేచి చూడాలి.

10 వేల ఎకరాల్లో ఔషధ, సుగంధ మొక్కల సాగుకు ప్రణాళిక

రైతుల ఆదాయం పెంపు, ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం : ఏపీఎంఏపి బోర్డు సీఈవో చంద్రశేఖర్



విజయవాడ, నవంబర్ 17 (తెలుగుప్రభ) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ఔషధ, సుగంధ మొక్కల సాగును విస్తృతం చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు సీఈవో అవుల చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సుమారు 10 వేల ఎకరాల్లో ఈ సాగును చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. మంగళవారం పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఔషధ మొక్కల సాగుకు అనువైన భూములను గుర్తించి, రెండు రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ టి. నిశాంతి అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేస్తూ రైతులకు అవగాహన కల్పించాలని ఐటీడీఏ పీఓ అదిత్య వర్మ, ఉప కలెక్టర్ కె. సాహిత్ సూచించారు. ముసగ, చింత, సింధూర, తెల్లమద్ది, కరివేపాకు, లెమన్ గ్రాస్, నేలవేప, నేల ఉసిరి, నల్ల మిరియాలు, అడవి పసుపు, అలోవెరా తదితర ఔషధ, సుగంధ మొక్కల సాగును ప్రోత్సహిస్తున్నట్లు సీఈవో తెలిపారు. సాగుతోపాటు మార్కెటింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి కూడా అవకాశాలు కల్పిస్తామన్నారు. స్వల్ప, దీర్ఘకాలిక పంటల ద్వారా రైతుల ఆదాయం పెంచి స్థిరమైన జీవనోపాధి కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పోషకాహార లోపాలు నివారించేందుకు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకులాల ప్రాంగణాల్లో పోషణ్ వాటికలను ఏర్పాటు చేయాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పండు, కూరగాయలు, ఆకుకూరలు, ఔషధ మొక్కలను పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించవచ్చన్నారు. మహిళలు, చిన్నారుల్లో విటమిన్లు, ఖనిజ లవణాల లోపాలను తగ్గించేందుకు ఇవి దోహదపడతాయని వివరించారు. విద్యాసంస్థల్లో పోషణ్ వాటికల ఏర్పాటుకు అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లండన్‌లోని బ్రిటన్ పార్లమెంట్ హౌల్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నుంచి అంతర్జాతీయ అవార్డు అందుకున్న సీఈవో ఆవుల చంద్రశేఖర్‌ను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ మేనేజర్ కుమారస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి నందు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాటిపర్తిలో ఎన్నికలపై అవగాహన

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



గొల్లప్రోలు, నవంబర్ 17 (తెలుగు ప్రభ): గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జివివి సత్యనారాయణ ,గొల్లప్రోలు పోలీసు సిబ్బందితో కలిసి గ్రామస్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడవద్దని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ఎస్ఐ నౌదు రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

‘అక్వాన్’ తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు.. కలెక్టర్

విజయనగరం, నవంబర్ 17 (తెలుగు ప్రభ): బంగాళాఖాతంలో ఏర్పడిన ‘అక్వాన్’ తుపాను తీవ్ర తుపానుగా, అనంతరం అత్యంత తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. నవంబర్ 20న మధ్యాహ్నం నెల్లూరు – తుని మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో నవంబర్ 19, 20 తేదీల్లో విజయనగరం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. తీర ప్రాంత మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దని, ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.తుపాను హెచ్చరికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రత్యేక నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుపానుకు సంబంధించిన సమాచారం, నష్టాలు, సహాయం, సూచనల కోసం 08922 236947 నంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.



HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: నెం.76-8-10/1,ఎఫ్.నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానీపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)
(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను స్వాధీనం చేసుకుని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

1) దరఖాస్తుదారు & సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1.శ్రీ నాగార్జున ట్రేడర్స్ శ్రీ నాగార్జున ట్రేడర్స్ ప్లాట్ నెం.9, బ్లాక్‌నెం.3 ఇండస్ట్రియల్ ఎస్టేట్ సత్తెనపల్లి గుంటూరు సత్తెనపల్లి-522403 ఆంధ్రప్రదేశ్ మరియు: గుంటూరు జిల్లా, ఎన్ఆర్‌టీ రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి గ్రామం డి.నెం.366 వార్డు నెం.1 ఇండస్ట్రియల్ ఎస్టేట్ డి.నెం.5-11-2 సత్తెనపల్లి-522403. **2. మోడుగుల అనురాధ** ఎఫ్.నెం.:106, ఎన్‌విఆర్ రెసిడెన్సీ రఘురాం నగర్, సత్తెనపల్లి, గుంటూరు, సత్తెనపల్లి ఆంధ్రప్రదేశ్- 522403 **3. మోడుగుల వెంకటేశ్వర్లు** ఎఫ్.నెం.: 106, ఎన్‌విఆర్ రెసిడెన్సీ రఘురాం నగర్ సత్తెనపల్లి గుంటూరు సత్తెనపల్లి ఆంధ్రప్రదేశ్- 522403. **4. (శ్రీ నాగార్జున ఎక్స్‌పోర్ట్స్** (శ్రీ నాగార్జున ఎక్స్‌పోర్ట్స్ ప్లాట్ నెం.3, ప్లాట్ నెం.9/2 ఇండస్ట్రియల్ ఏరియా సత్తెనపల్లి గుంటూరు సత్తెనపల్లి ఆంధ్రప్రదేశ్ 522403. **5. భిక్షం మోడుగుల** ఎఫ్.నెం.:106, ఎన్‌విఆర్ రెసిడెన్సీ రఘురాం నగర్ సత్తెనపల్లి గుంటూరు సత్తెనపల్లి ఆంధ్రప్రదేశ్- 522403. **రుణ ఖాతా నెం.లు.31307950/34141031: 17-11-2026** నాటికి మొత్తం బకాయి రూ. **1,80,76,818/-** (ఒక కోటి ఎనభై లక్షల డెబ్భై ఆరు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంతవరకు, ఆస్తిపై ఏవైనా భారాలు ఉంటే వాటి వివరాలు:- ఏమీ లేవు

స్థిరాస్తి వివరణ సెక్యూరిటీస్ 1: సెక్యూరిటీస్ 1 యొక్క **షెడ్యూల్:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి గ్రామం, దోర్ నంబరు 5-11-2, డి.నంబరు 366, వార్డు నంబరు 1, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఎపిఐఐసి ప్లాట్ నంబర్లు 7, 8, 9లో ఉత్తర భాగంలో ఉన్న స్థలం. సరిహద్దులు:- **తూర్పు:** ఆజాద్ సిమెంట్ వర్స్ స్థలం 112 అడుగుల 6 అంగుళాలు, **దక్షిణం:** విక్రేత సంస్థకు చెందిని మిగిలిన స్థలం 120 అడుగులు, **పడమర:** 50 అడుగుల వెడల్పు బజార్ రోడ్డు 112 అడుగుల 6 అంగుళాలు, **ఉత్తరం:** 50 అడుగుల వెడల్పు బజార్ రోడ్డు 120 అడుగులుపై హద్దుల మధ్య ఉన్న స్థలం మొత్తం 0.31 ఎకరాలు లేదా 1,500 చదరపు గజాలు లేదా 1,260 చదరపు మీటర్లు విస్తీర్ణం కలిగి ఉన్నది.

రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది & సమయం	బయానా ఆఖరి తేది & సమయం
రూ.2,25,00,000/-	రూ.22,50,000/-	రూ.1,00,000/-	19-12-2026 ఉ.11.00 గం. నుండి మ.12 గం.ల వరకు	18-12-2026 సా.6.00 గం.ల వరకు

టెండరు సహిత వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

(1) వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 గం.ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడ్డింగ్ ఉంటుంది. (2) ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను **https://www.bankeauctions. com** పద్ధ పేరు సమేతు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానా రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్"** పేరున తీసిన ఆర్‌టి/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (ఎన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేదీ మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. అవగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిలో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ **https://www.bankeauctions.com**) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించబడుతుంది, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటరాక్టివ్ బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహాకార అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు లాగిన్ ఐడి & పాస్ వర్డ్ సృష్టించుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రములు, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొ॥గు వాటి శిక్షణ; డిమానిస్ట్రేషన్ అవసరమైన వారు **మెస్సర్స్ ని ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129/ను** సంప్రదించవచ్చును. **(3)** వేలంలో పాల్గొనదలిచిన బిడ్డర్లు, సంబంధిత బ్యాంకు శాఖను మరియు వేలానికి ఉంచబడిన ఆస్తులను సందర్శించి, ఆస్తులకు సంబంధించిన ఛార్జీలు, భారాలు తదితర వివరాలపై అవసరమైన సమాచారాన్ని పొందవలసిందిగా సూచించడమైనది. కొనుగోలుదారుడు స్వయంగా విచారణ జరిపి, అదనపు ఛార్జీలు, ఆస్తిపై ఉన్న ఇతర భారాలు మరియు మూడవ పక్షాల హక్కులు లేదా ప్రయోజనాలకు సంబంధించిన వివరాలను తెలుసుకొని, అన్ని విషయాల్లో పూర్తి సంతృప్తి పొందవలెను.ఆస్తికి సంబంధించి చెల్లించవలసిన ఆస్తి పన్నులు, విద్యుత్ బకాయిలు మరియు ఇతర చట్టబద్ధమైన బకాయిలు ఏవైనా ఉన్నట్లయితే, వాటి వివరాలను తెలుసుకొని, విజయవంతమైన బిడ్డర్(లు)/భావి కొనుగోలుదారు(లు) వాటిని చెల్లించవలెను. బిడ్డర్(లు)/భావి కొనుగోలుదారు(లు), తమ స్వప్రయోజనాల దృష్ట్యా, బిడ్డు సమర్పించే ముందే పై అంశాలతో పాటు, పేర్కొన్న ఆస్తి/ఆస్తులకు సంబంధించిన ఇతర ముఖ్యమైన వివరాలన్నింటినీ స్వయంగా పరిశీలించి, పూర్తి సంతృప్తి పొందవలసిందిగా కోరడమైనది. **(4)** ఔక్షాహిక బిడ్డరు వేలంలో వ్యక్తిగతంగా హాజరు కావలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొని అతడు/ ఆమె / వారంతట వారే బిడ్డింగ్ కొరకు ప్రభావికమగునట్లు అతడు / ఆమె ప్రాతఫూర్తకంగా డిక్లరేషన్ ఇవ్వవలెను. ఇందుకు సంబంధించి ఎటువంటి అధీకృత వ్యక్తిని అనుమతించరు. **(5)** కాగోరు బిడ్డర్ బిందరు ఫారాలను మేనేజర్, **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఎఫ్.నెం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520012, వేలం నిర్వహించే ప్రదేశం: నెం.76-8-10/1, ఎఫ్.నెం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520012,(6)** కాగోరు బిడ్డర్ తమ బిడ్డను సీల్డ్ ఎన్వలప్‌లలో నిర్ణీత బిందరు ఫారంలో మాత్రమే అథరైజ్డ్ ఆఫీసర్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్"** పేరున తీసిన పే ఆర్‌టి/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి బిందరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన **18.12.2026**న లేదా **అలోగా సా. 06.00** గంoల వరకు దాఖలు చేయాలి. **(7)** ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: నెం.76-8-10/1, ఎఫ్.నెం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520012, సిహెచ్.శ్రీనివాసరావు (9963928773), రాఘవేంద్ర(9848102103), & షేక్ అబ్దుల్ కరీం (9885391224)** ను సంప్రదించవచ్చును. ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమిందో అదే" పద్ధతి** మీద విక్రయించబడుతుంది. **(8)** సీల్డు బిందర్లు కాగోరు పాటదారుల సమక్షంలో బిందరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన **19.12.2026**న **ఉ. 10.30 గంoలకు** తెరవబడతాయి. వీరిని బిందరు సహిత వేలం అమ్మకంగా గుర్తించబడును. సాధారణంగా అది క్షేజ్ బిందర్ల రూమ్‌లో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్షేజ్ బిందరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డుము కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక వివేకపూ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి చెందును. అమ్మకం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** ధృవీకరణకు లోబడి ఉంటుంది. **(9)** విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించకుండా చెల్లించాలి.మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. వివేక బిడ్డర్ పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి వివేక బిడ్డర్‌కు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. **(10)** అమ్మకం సర్టిఫికేట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. **(11)** విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. **(12)** విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్‌టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. **(13)** అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదీని ఆపర్లను లేదా అన్ని ఆపర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

తేదీ: 17-11-2026, ప్రదేశం: సత్తెనపల్లి — **సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: నెం.76-8-10/1,ఎఫ్.నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానీపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)
(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను స్వాధీనం చేసుకుని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

1) దరఖాస్తుదారు & సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1. మారుతీ ఎంటర్‌ప్రైజెస్, మారుతీ ఎంటర్‌ప్రైజెస్, డోర్ నెం.5-82, నారాయుడుపాలెం, పాటిపల్లె గ్రామం, ముసగపాక మండలం, అనకాపల్లి, ముసగపాక-531033, ఆంధ్ర ప్రదేశ్. **మరియు:** సర్వే నెం.107/1ఎ, 1బి పట్టా నం.682, నారాయుడుపాలెం గ్రామం, పాటిపల్లి పంచాయతీ, ముసగపాక మండలం, అనకాపల్లి ముసగపాక-531033. **2. కొల్లి బుజ్జిమ్మ,** మారుతీ ఎంటర్‌ప్రైజెస్, డోర్ నెం.5-82, నారాయుడుపాలెం, పాటిపల్లి గ్రామం, ముసగపాక మండలం, అనకాపల్లి, ముసగపాక-531033, ఆంధ్రప్రదేశ్. **3. కొల్లి గోవింద,** డ